

ఎసిబి వలలో విఆర్ఓ

ప్రజాశక్తి-నెల్లూరు: నెల్లూరు జిల్లాలోని దుత్తలూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఎసిబి దాడులు నిర్వహించారు. పెండింగ్‌లోని భూ సమస్యను పరిష్కరించాలని, పాస్‌పుస్తకం మంజూరు చేయాలని రైతు కొద్ది రోజులుగా విఆర్ఓ చుట్టూ తిరుగుతున్నాడు. ఈవిషయాన్ని రైతు ఎసిబి అధికారులకు తెలిపారు. అధికారులు వద్ద ఉన్న రూ. 10 వేలు రైతుకు ఇచ్చారు. వెంటనే రైతు మండలంలోని సోమలరేగడ ఇన్‌ఛార్జి విఆర్ఓగా పని చేస్తున్న హజరత్తయ్యకు రూ.10వేలు లంచం ఇస్తుండగా రెడ్‌హ్యాండ్‌గా ఎసిబి డిఎస్‌పి జిఆర్ఆర్ మోహన్, సిఐలు కిరణ్, వేణు దాడి చేసి పట్టుకున్నారు. విఆర్ఓపై కేసు నమోదు చేశారు.

పట్టుబడ్డ విఆర్ఓ

'ఉపాధి' కూలి బ్యాంకుల జమ..!

రుణం తీసుకోకపోయినా ఇబ్బందులు ◆ మండుటెండల్లో పనులు చేస్తున్నా అందని కూలి

ఉపాధి హామీ చట్టంలో నిరుపేదలకు వరం లాంటిది. గతంలో యుపిఎ ప్రభుత్వం, వామపక్షాల ఒత్తిడితో దేశంలోని నిరుపేదలకు ఏడాదికి కనీసం వంద రోజులు పనిదినాలు కల్పించాలని ఏర్పాటు చేసిన ఈ పథకంలో ప్రస్తుతం అనేక బాలారిష్టాలు వచ్చిపడుతున్నాయి. 2009లో పేదలకు ఈ పథకం వరంలా ఉండేది. ప్రస్తుతం దీనికి అనేక రకాలు నిబంధనలు పెట్టి ఆటంకాలు కల్పిస్తున్నారు. ఇటీవల ఇందుకూరుపేట మండలం, నిడుముసలి గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగం చేసే వారికి, హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసేవారికి, పెద్ద రైతులకు నగదు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. దేశంలో బ్యాంకుల నుంచి వేలాది కోట్లు రుణం తీసుకొని ఎగ్గొటిన వారికి, పెద్ద మొత్తం రుణాలు పొంది దేశం విడిచి వెళ్లిన వారిని పట్టించుకోని బ్యాంకులు నిరుపేదలు రూ.5వేలు రూ.10వేలు అప్పులు తీసుకుంటే ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. తాజాగా ఉపాధి కూలీల నగదును జమ చేసుకుంటున్నారు. అసలు అప్పులు తీసుకోకుండానే కట్ చేస్తున్నారు..

ఇందుకూరుపేట మండలం, నిడుముసలి గ్రామంలో పనులు చేస్తున్న కూలీలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం పేద కూలీలకు ఎంతో ఉపయోగమైన పథకం. దేశంలో పనులు కల్పించి, కుటుంబ జీవనం కోసం ఉపయోగపడుతుందని 2009లో దీనిని అమలు చేశారు.అప్పటి యుపిఎ ప్రభుత్వంలోని వామపక్షాల ఉద్యమం ఫలితంగా దీనిని ప్రవేశపెట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో కాలువలు, చెరువు, పాఠశాల భవనాలు, పంట కాలువలు వంటిని మరమ్మతులు చేసుకోడానికి దీనిని ఏర్పాటు చేశారు. అనేక ప్రభుత్వ పథకాలకు అనుసంధానం చేసి, కూలీలకు పనులు కల్పించేవారు. ప్రస్తుతం ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగార్చేలా చేస్తుంది. కనీస వసతులు కల్పించడం లేదు. ఏడాదిలో వంద రోజులు పనిదినాలు కల్పించాల్సి ఉండగా అమలు కావడం లేదు. ప్రస్తుతం జిల్లా వ్యాపితంగా ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతున్నాయి. జిల్లాలో 3.20 లక్షల జాబ్‌కార్డులను అధికారులు జారీ చేశారు. ఇక్కడ అధికారపార్టీ నేతలు చెప్పిన వ్యక్తులు ఫీల్డ్ అసిస్టెంట్స్‌లు జాబ్‌కార్డులు మంజూరు చేస్తున్నారు. నిరుపేదలకు పనులు కల్పించాల్సి ఉంది. అది కాకుండా గ్రామంలోని అధికారపార్టీ నేతలు ఇచ్చే పేర్లకు జాబ్‌కార్డులు ఇచ్చి, వారు పనులకు రాకపోయినా నగదు జమచేయిస్తున్న సంఘటనలు అనేకం బయటకొస్తున్నాయి. జిల్లా వ్యాపితంగా ఈ తంతు సాగుతోంది. గ్రామాల్లో పెద్ద రైతులు, ప్రభుత్వ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలతో పాటు ఇళ్ల వదిలి బయటకు రాని వ్యక్తులకు ఉపాధి నగదు పడుతోంది. మంచి పథకం రాజకీయ జోక్యంతో నీరుగారిపోతుంది. కింద స్థాయి ఉద్యోగులు రాజకీయ వత్తిళ్లకు లొంగుతున్నారు.

'ఉపాధి' కూలి బ్యాంకుల జమ..!

నిరుపేదలకు వంద రోజులు పనులు కల్పించి కుటుంబాలను ఆదుకోడానికి ఏర్పాటు చేసిన ఉపాధి పథకంలో అనేక ఇబ్బందులు కనిపిస్తున్నాయి. నిరుపేదలు బ్యాంకుల నుంచి వ్యవసాయ రుణాలు, ఇంటి అవసరాలు, వ్యాపారాల కోసం చిన్నచిన్న రుణాలు అందజేస్తున్నారు. ఉన్నప్పుడు కొద్ది కొద్దిగా చెల్లిస్తున్నారు. ఉపాధి కూలీలను నేరుగా కూలీలకు అందివ్వాలని ఉంది. ఇందుకూరుపేట మండలంలోని బ్యాంకు అధికారులు మండుటెండల్లో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలను లెక్క చేయకుండా పనులు చేస్తున్నారు. వారానికి ఒక్కో కూలీకి రూ.1200 నుంచి రూ.1400 వరకు వస్తుంది. ఒక్క రోజు సుమారు రూ.250 నుంచి రూ.270 వరకు కూలీ వస్తుంది. ఈ మొత్తాన్ని కొందరు బ్యాంకు అధికారులు కూలీలకు ఇవ్వకుండా జమ చేసుకుంటున్నారు. కొందరు రుణం తీసుకోకపోయినా టెక్నికల్ సమస్యలతో కూలీలు జమ చేసుకుంటున్నారని తెలుస్తోంది. ఇందుకూరుపేటకు చెందిన శ్రామ గ్రూపుకు ఆరు వారాల నుంచి కూలీలు పడడం లేదు. ఇందులో ఉన్న శ్యామలమ్మ అనే మహిళ అసలు బ్యాంకు నుంచి ఎలాంటి రుణం తీసుకోలేదని చెబుతున్నారు. బ్యాంక్ అధికారులు మాత్రం ఆమె చేసే కూలీలను బ్యాంక్ అధికారులు లాగేసుకుంటున్నారు. అధికారులకు చెప్పినా ఎలాంటి ప్రయోజనమూ కనిపించడం లేదు. ఇందుకూరుపేట, టిపి గూడూరు, ముత్తుకూరుతోపాటు అనేక మండలాల్లో కూలీల ఎటిఎం కార్డులను అధికారులు తీసుకుంటున్నారని తెలుస్తోంది. కోట్ల రూపాయలు బ్యాంకులు నామం పెట్టిన వారిని వదిలేసి, నిరుపేదలు ఇవ్వాల్సిన చిన్న చిన్న మొత్తాలపై వారి ప్రతాపం చూపుతున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని నిరుపేదలకు న్యాయం చేయాల్సి ఉంది..

అప్పు తీసుకోలేదు.. కూలి జమ చేసుకుంటున్నారు..!

శ్యామలమ్మ ఉపాధి కూలీ

నేను ఉపాధి కూలీ పనులకు వెళుతున్నాను. ఇప్పటి వరకు ఆరు మాసాల నుంచి కూలి డబ్బులు రావడం లేదు. వచ్చిన నగదు బ్యాంక్ అధికారులు జమ చేసుకుంటున్నారు. నా భర్త అప్పు చేశారని చెబుతు న్నారు. అసలు మేం అప్పు తీసుకోలేదు. అనేక మంది అధికారులకు ఫిర్యాదు చేశాం. పట్టించుకోలేదు. కుటుంబ పోషణ కోసం ఎండను సైతం లెక్క చేయకుండా కూలీ పనికి వెళుతుంటే ఆ డబ్బును బ్యాంకు అధికారులు లాక్కుంటున్నారు. మాకు న్యాయం చేయాలి. ఎవరి చెప్పినా ప్రయోజనం లేకుండా పోయింది. ఉన్నతాధికారుల జోక్యం చేసుకోవాలి.

'విద్యా దీవెన' నిధులు జమ

ప్రజాశక్తి-నెల్లూరు: 'పేద విద్యార్థులందరూ ఉన్నత విద్యనభ్యసించి ఆర్థికంగా కుటుంబాలు అభివృద్ధి పథంలో సాధించాలనే సంకల్పంతో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థుల ఉన్నత చదువులకు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధ వారం జగనన్న విద్యా దీవెన రెండో త్రైమాసిక నిధుల జమ కార్యక్రమాన్ని తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నుంచి ముఖ్య మంత్రి బటన్ నొక్కి ప్రారం భించారు. కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుంచి కలెక్టర్ ఎం హరి నారాయణన్, జెడ్పి చైర్పర్సన్ ఆనం అరుణమ్మతో కలిసి మంత్రి పాల్గొన్నారు. జగనన్న విద్యా దీవెన పథకం కింద జిల్లాకు సంబంధించి మొత్తం 37485 మంది విద్యార్థులకు సుమారు రూ. 34.36 కోట్లను వారి తల్లుల ఖాతాలకు నేరుగా ప్రభుత్వం జమ చేసిందని మంత్రి తెలిపారు. బిసి సంక్షేమ అధికారి వెంకటయ్య, మైనార్టీ సంక్షేమ అధి.కారి నిర్మలాదేవి ఉన్నారు.

చెక్కు అందజేస్తున్న మంత్రి

మాదక ద్రవ్యాల నియంత్రణపై ఉక్కుపాదం

ప్రజాశక్తి-నెల్లూరు: గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ ఎం హరినారాయణన్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన ఎన్ కార్డ్ (నేషనల్ నార్కోటిక్స్ కోఆర్డినేషన్ పోర్టల్) మూడో జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఎస్పీ డాక్టర్ కె. తిరుమలేశ్వర్ రెడ్డి, అడిషనల్ ఎస్పి హిమవతితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. కమిటీ సభ్యులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు అవగాహన కల్పించడం తోపాటు అసాంఘిక ప్రదేశాలను గుర్తించి, విక్రేతలపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలల సమీపంలోని దుకాణాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టి, విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఆర్టీసీ బస్సులు, పార్సిల్ వాహనాలు, రవాణా వాహనాలను విస్తృతంగా తనిఖీ చేయాలన్నారు. ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కమిటీ సభ్యులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు లేకుండా మంచి ఫలితాలు సాధించేందుకు సమష్టి కృషి చేయాలన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎస్పీ

తొలుత జిల్లాలో గంజాయి అక్రమ రవాణా పై నమోదు చేసిన కేసుల వివరాలు, అరెస్టులు, నివారణకు చేపట్టిన చర్యలను అడిషనల్ ఎస్పీ హిమవతి కమిటీ సభ్యులకు వివరించారు. గంజాయి, మాదకద్రవ్యాల నివారణకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 14500 ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, ఎస్పీబీ ఇంటెలిజెన్స్ అధికారి నక్కీ, అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్ వీర కుమార్ రెడ్డి, ఇన్చార్జి డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు, జిల్లా గంగాభవాని, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగేశ్వరరావు, ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి,ఆరిటిసి ఆర్ఎం శేషయ్య, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీవోలు మలోల, శీనా నాయక్, కరుణ కుమారి, డిఎస్పీలు ఉన్నారు.

వైద్యం వికటించి చిన్నారి మృతి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం పట్టణం లో వైద్యం వికటించి ఓ చిన్నారి మతి చెందిన సంఘటన ఆలస్యంగా చోటు చేసుకుంది. స్థానికంగా ఉన్న సన్ షైన్ చిన్నపిల్లల హాస్పిటల్‌లో ఈ ఘటన చోటుచేసుకొంది. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు.. దగదర్తి మండలానికి చెందిన రామకష్ణకు ఇద్దరు అమ్మాయిలు. వేసవి సెలవులకు తన అమ్మమ్మ ఊరు బుచ్చిరెడ్డిపాలెం రామచంద్రాపురంకు రామకష్ణ పెద్ద పాప తన్విశ్రీ(4) పంపించాడు. అక్కడ పాపకు వాంతులు అవుతుండడంతో బుచ్చిరెడ్డిపాలెంలోని సన్ షైన్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ పాపకు ఓ సిరప్ రాసి పంపాడు. తిరిగి మరల పాపకి నీరసంగా ఉండడంతో అదే హాస్పిటల్ కి పాపను పాప తండ్రి, తాత తీసుకొచ్చి చేర్పించారు. పలు వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ పలు ఇంజక్షన్లు ఇచ్చి సెలైన్లు పెట్టాడు. అనంతరం హడావుడిగా ఓ ఖాళీ పేపర్ పై నర్సు వచ్చి పాప తల్లిదండ్రులు వద్ద సంతకాలు తీసుకుని వెళ్లింది. అనంతరం హై డోస్ ఇంజక్షన్ వేయడంతో చిన్నారి నిద్రలోకి జారుకుంది. ఇదేమిటని తల్లిదండ్రులు అడగ్గా ఫిట్స్ రాకుండా ఇంజక్షన్ లు వేశాం ఉదయం కల్లా పాపకు నయమైపోతుందని నర్సులు చెప్పారు. అర్ధ రాత్రి నిద్ర లోనే జ్వరం రావడంతో మరల సిరప్ తాగించారు. కొద్దిసేపటికి పాప నోట్లో నుంచి నురుగు రావడంతో హాస్పిటల్ సిబ్బంది ఎవరు పట్టించుకోలేదు. వేకువ జామున డాక్టర్ హడావుడిగా వచ్చి తన కారులోనే చిన్నారి తన్విత్రశ్రీను వాళ్ల తల్లిదండ్రులను ఎక్కించుకొని నెల్లూరు బయలుదేరాడు. మార్గం మధ్యలోనే పాప మృతిచెందింది. ఇదేమిటని బాధతో డాక్టర్‌ను అడగ్గా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చి అక్కడ నుంచి పరారయ్యాడని పాప తల్లిదండ్రులు తెలిపారు. మంగళవారం పాప అంత్యక్రియలు జరగ్గా. ఈ సంఘటనపె డిఎం అండ్ హెచ్ఓ దయాకర్ పరారీలో ఉన్న డాక్టర్ సుబ్బారెడ్డిని ఫోన్ లో విచారణ చేశారు. తాను బయట కార్యక్రమానికి పోయానని ఫోన్లో సమాధానం తెలిపారు. ఈ విషయం పై మీడియాతో విచారణ అధికారి మాట్లాడుతూ సన్ షైన్ హాస్పిటల్ లో సరైన సిబ్బంది గానీ, ఎక్విప్మెంట్ గాని లేవని ఈ ఘటనపై జిల్లా అధికారులకు తమ నివేదిక ఇస్తామని తెలిపారు. ధనార్జనే ధ్యేయంగా ఇలాంటి డాక్టర్ లు పసిబిడ్డలకు ఏ మందులు పడితే అవి ఇచ్చి వారి మరణానికి, బంగారు భవిష్యత్తుకి కారణమవుతున్నారు. ఇలాంటి డాక్టర్లపై కలెక్టర్, డిఎం అండ్‌హెచ్ఓ సమగ్ర విచారణ చేపట్టి తమ పాపకు జరిగినట్లు ఎవరికి జరగకూడదని తమకు న్యాయం చేయాలని పాప బంధువులు, ప్రజలు కోరారు.

'గుండాల'కు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :"బాల సాహిత్యం నాడు-నేడు" చర్చా గోష్ఠిలో నెల్లూరు నగరంలోని కే.ఎస్.ఆర్.నగర పాలక ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు గుండాల నరేంద్ర బాబు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించి ప్రసంగించి జ్ఞాపిక, ప్రశంసాపత్రం, పలు విలువైన గ్రంథాలను కానుకగా అందజేశారు. ముఖ్య అతిథులు ఆయనను సత్కరించారు.గుండాల నరేంద్ర బాబు రాసిన శతాధిక బాల గేయాలు పలు ప్రముఖ దిన, వార, మాస పత్రికల్లో ప్రచురింపబడిన విషయం విదితమే. ప్రముఖ రచయిత్రి, ప్రముఖ బాల సాహితీ వేత్త డాక్టర్ అమరవాది నీరజ అధ్యక్షులుగా, ప్రముఖ బాల సాహితీవేత్త డాక్టర్ అమ్మిన శ్రీనివాసరాజు సమన్వయ కర్తగా వ్యవహరించారు.ముఖ్య అతిథులుగా శాంతా బయోటెక్స్ అధినేత పద్మభూషణ్ డాక్టర్ కె ఐ.వరప్రసాద్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం సలహాదారు డాక్టర్ కెవి .రమణాచారి, శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీతలు డాక్టర్ ఎం. భూపాల్, కన్నెగంటి అనసూయ, డాక్టర్ పత్తిపాక మోహన్, డాక్టర్ దాసరి వెంకట రమణ, చొక్కాపు వెంకటరమణ, ప్రముఖ బాల సాహితీవేత్త కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

డిప్యూటేషన్‌పై కలెక్టరేట్‌కు తహశీల్దార్

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రం తహశీల్దార్ ఎంవికె.సుధాకర్ డిప్యూటేషన్‌పై నెల్లూరు కలెక్టర్ కార్యాలయానికి ఉన్నతాధికారులు బదిలీ చేశారు. లింగసముద్రం ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా కొండాపురం తహశీల్దార్‌ను నియమిస్తు ఆదేశాలు ఇచ్చారు. ఇటీవల తహశీల్దార్ సుధాకర్‌పై పలు ఆరోపణలు రావడంతో డిప్యూటేషన్ వేసి ఉంటారని కార్యలయ వర్గాలు చర్చించుకుంటున్నారు.

ఎంఎల్‌ఎ 'మానుగుంట' ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - లింగసముద్రం : తిమ్మారెడ్డిపాలెం పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి తిరునాళ్ల సందర్భంగా ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి బుధవారం ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరునాళ్లకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆలయ నిర్వహకులకు సూచించారు. తిరునాళ్ల సందర్భంగా ఐదు భారీ విద్యుత్ ప్రభలను ఏర్పాట్టు చేశారు. దేవాలయాన్ని విద్యుత్ కాంతులతో అలకరించారు. గ్రామస్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు చెల్లించుకున్నారు. ఎంపిటిసి దగ్గు వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు కేశంరెడ్డి కృషాణరెడ్డి ఉన్నారు.



పూజలు నిర్వహిస్తున్న 'మానుగుంట'

'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - లింగసముద్రం : వైసిపి ప్రభుత్వంలో అర్హులందరికి సంక్షేమ పథ కాలు అందిస్తూ వారి అభివృద్ధికి కృషి చేయడమే ముఖ్యమంత్రి ధ్యేయంగా పని చేస్తున్నారని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మొగిలిచర్లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఎంపిపి పెన్నా కృష్ణయ్య, తహశీల్దార్ సుధాకర్, ఎంపిడిఓ శేషుబాబు, వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి,జెసిఎస్ కన్వీనర్ వరికూటి కృష్ణారెడ్డి, సర్పంచ్ కొలికి లక్ష్మినరసింహ్మాం,ఎంపిటిసి సభ్యులు కృష్ణారెడ్డి వైసిపి నేతలు కొలికి కొండలరావు, పల్లాల మాలకొండారెడ్డి ఉన్నారు.

ఐజాక్‌కు అభినందనలు

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రం పంచాయితీలోని జంపాల వారి పాలెం గ్రామానికి చెందిన కత్తి ఐజాక్ మాదిగ ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎంఇఎఫ్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా కాలనీ వాసులు,యువకులు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వరంయలో జరిగిన సమావేశంలో ఐజాక్‌ను ఎన్ను కున్నారు. మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు కత్తి ఐజాక్‌ను మాదిగ ఉద్యోగుల సమైక్య ఉమ్మడి ప్రకాశం ఎన్నుకున్నారు.

మంద కృష్ణ మాదిగతో ఐజాక్

పూడిక తీత పనులు చేపట్టాలి : కమిషనర్

నెల్లూరు :రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలోని ప్రధాన డ్రైను కాలువల్లో వ్యర్థాలు నిల్వ ఉండకుండా పూడికతీత పనులను చేపట్టాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా ఉన్న డ్రెయిన్ కాలువలను అనుసంధానిస్తూ ఉన్న ప్రధాన మురుగుకాలువల్లో పారుదల ఆగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన సాంకేతిక యంత్రాల సహాయంతో ముందస్తు జాగ్రత్తలను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని, ప్రతీ 15 రోజులకు ఒకసారి పురోగతి నివేదికలను ఫోటోలు, వీడియోల రూపంలో అంద జేయాలని ఆదేశించారు.నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, ఇఇలు సంజయ్, చంద్రయ్య, శేషగిరిరావు, డిఇలు, ఎఇలు ఉన్నారు.

కృత్రిమ అవయవాల కేంద్రం ప్రారంభం

వెంకటాచలం:మండలంలోని గొలగమూడిలోని భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమ వైద్యశాలలో భగవాన్ మహా వీర్ జైన్ రిలీఫ్ ఫౌండేషన్ ట్రస్ట్ వారి సహకారంతో వికలాంగులకు కత్రిమ అవయవాల తయారు కేంద్రాన్ని బుధవారం ఇఒ బాల సుబ్రమణ్యం ప్రారంభించారు. కృత్రిమ అవ యవాల కేంద్రానికి ప్రభుత్వం నాలుగు ఎకరాల స్థలం మంజూరు చేసిం దన్నారు. అందులో రూ. 6 కోట్లతో మెడికల్ సెంటర్ ప్రారంభించామని తెలిపారు.

ప్రహరీ గోడ తొలగింపు

తోటపల్లిగూడూరు : శ్మశాన భూమి ఆక్రమణపై రెవెన్యూ అధికారులు స్పందించారు. ఆక్రమణ చెర నుంచి భూమిని విడిపించారు. తోటపల్లిగూడూరు గ్రామానికి చెంది న సుమారు రూ. 50 లక్షలు విలువ చేసే స్మశాన వాటికకు చెందిన 0.87 ఎకరాల భూమిని ఓ వ్యక్తి ఆక్రమించి తన భూమిలో కలిపేసు కుని ప్రహరీ నిర్మించాడు. దీనిపై స్థానికులు రెవెన్యూ అధికారులను ఆశ్రయిం చారు. వెంటనే స్పందించిన తహశీల్దార్ శివయ్య తన సిబ్బందితో ఆక్రమణకు గురైన ప్రదేశాన్ని పరిశీలించారు. సర్వే చేయించగా భూమి ఆక్రమణకు గురైనట్లు నిర్ధారించారు. దీంతో ప్రహరీ గోడను జెసిబి ద్వారా తొల గించారు. ఆక్రమణ తొలగింపు ప్రక్రియను వైసిపి నేత, మాజీ జెడ్పిటిసి చిరంజీవి గౌడ్, పాకం ప్రవీణ్, మాజీ సర్పంచ్ శ్రీరాములు, అన్నం రామ్ ప్రసా ద్ ఉన్నారు.

విద్యా కానుక పంపిణీపై సూచనలు

నెల్లూరు :నగరంలోని జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన మెసెంజర్లతో సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఉషారాణి సమావేశం నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ సమావేశంలో మెసెంజర్లను ఉద్దేశించి ప్రాజెక్టు కో ఆర్డినేటర్ మాట్లాడుతూ జగనన్న విద్యా కానుక-4 సంభందించి వచ్చే వస్తువులు చెదలు పట్టకుండా, వాన కు తడవకుండా వాటిని ఎలా భద్రపరచాలి అనే అంశాలపై చర్చించారు. పలు సూచనలు చేశారు. చివరగా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఉషారాణిని సన్మానించారు. అకా డమిక్ మాని టరింగ్ ఆఫీసర్ జి సుధీర్ బాబు, సమగ్ర శిక్ష కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య పరిస్థితులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

నెల్లూరు : అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, తల్లులు, పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టిసారించి, వారి ఆరోగ్యం పెంపొందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్, ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో సుస్థిర సమగ్రాభివద్ధి లక్ష్యాల్లో భాగంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, పిల్లల సంక్షేమానికి అమలు జరుగుచున్న కార్యక్రమాల పురోగతి, లక్ష్యాలపై సెక్టార్ వారీగా, ప్రాజెక్ట్ వారీగా సిడిపిఒలు, సూపర్ వైజర్లతో సమీక్షించారు. సమావేశంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సౌజన్య, సిడిపిఒలు, అసిస్టెంట్ సిడిపిఒలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణకు సహకరించాలి

నెల్లూరు : ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకర ణలో తడి, పొడి చెత్తను విడివిడిగా అందించి మెరుగైన పారిశుధ్య నిర్వహణకు సహ కరించాలన్నారు. ప్రతి దుకాణం వద్ద డస్ట్ బిన్ లను నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. స్థానిక 18 వ డివిజన్ శానిటేషన్ మస్టర్ పాయింట్లను కమిషనర్ బుధవారం తనిఖీ చేసి శానిటేషన్ సిబ్బంది హాజరును కమిషనర్ పరిశీలించారు.పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా హారనాథపురం, ముత్తుకూరు రోడ్డు, సర్వేపల్లి కాలువ, రామలింగాపురం, అండర్ బ్రిడ్జ్ తదితర ప్రాంతాల్లో జరుగు తున్న చెత్త సేకరణ పను లను కమిషనర్ పర్యవేక్షించారు. నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సూపర్వైజర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలో స్పందన వేదిక ద్వారా అందుకున్న అపరిష్కృత ప్రజా సమస్యల పరిష్కారానికి కమిషనర్ వికాస్ మర్మత్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. స్థానిక స్టోన్ హౌస్ పేట, మాగుంట లే అవుట్, ఫతేఖాన్ పేట, ట్రంక్ రోడ్ తదితర ప్రాంతాల్లో స్పందన ఫిర్యాదులను కమిషనర్ బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు, హౌసింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్లకు సన్మానం

ప్రజాశక్తి -రాపూరు

స్థానిక తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో వలంటీర్లను అభి నందించారు. వైసిపి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయటంలో వలంటీర్ల పాత్ర గొప్పదని కొనియాడారు. మురళీధర్, రాపూరు మండల నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని డిఎల్‌డిఒ వసుమతి సూచించారు. బుధవారం తోటపల్లిగూడూరు ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్న గృహ పథకంపై సమీక్ష జరిగింది. ఎంపిడిఒ కన్నం హేమలత అధ్యక్షతన, హౌసింగ్ ఎఇ ముక్తార్ బాషా పర్యవేక్షణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వసుమతి మాట్లాడుతూ మాట్లాడారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల పూర్తయ్యే లోపలే రవాణా సౌకర్యం, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్, మంచినీరు, వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని తెలిపారు. ఇఓపిఆర్డి నారాయణ రెడ్డి ఉన్నారు.

రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :పచ్చిరొట్ట విత్తనాలైన జనుము, జీలుగ, పిల్లిపెసర యాభై శాతం రాయితీపై అందజేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి ఎం హేమంత్ భరత్‌కుమార్ బుధవారం తెలిపారు. కావాల్సిన రైతులు రైతుభరోసా కేంద్రాల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకొని, నగదు చెల్లించాలన్నారు. కేజీ విత్తనాలు జీలుగ రూ.79, జనుములు రూ. 84, పిల్లిపెసర 97 ధరలుండగా, అందులో 50 శాతం రాయితీ ఇవ్వనున్నారు. పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, మొబైల్ తీసుకొని సచివాలయ పరిధిలోని ఆర్‌బికెల్లో సంబంధిత శాఖ సిబ్బందిని సంప్రదించాలన్నారు.

'ఉపాధి' పనులు పరిశీలన

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : ఉపాది. హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కూలీలు తిప్పికొట్టాలని సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ పేర్కొన్నారు. మండలంలోని బడేవారిపాలెం గ్రామంలో నాంచారమ్మ చెరువులో జరుగుతున్న ఉపాధి పనులను బుధవారం ఆయన పరిశీలించారు. కూలీలతో మాట్లాడారు. కూలీలకు పేస్లిప్పులు ఇవ్వాలని, ఏడాదికి 200 రోజులు పని పెంచాలన్నారు. ఆయన వెంట వ్యవసాయ కార్మికసంఘం సీనియర్ నాయకులు నరశింహం ఉన్నారు.

విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేత

మాట్లాడుతున్న కంచర్ల రామయ్య

ప్రజాశక్తి-కందుకూరు :కాలం విలువైనదని, విద్యార్థుల సమయపాలనను సద్విని యోగం చేసుకుని విజయ తీరాలను చేరుకోవాలని సీనియర్ డాక్టర్ టి. మల్లికార్జునరావు ఆకాంక్షించారు. ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ మొదటి సంవత్సరం విద్యార్థులు నిర్వహించుకున్న కల్చరల్ ఫెస్ట్‌లో బహుమతి ప్రదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు డాక్టర్ అందజేశారు. రెండు రోజుల్లో విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్న కోలాట బందం ఎస్ లక్ష్మి నేతత్వంలో విద్యార్థినులు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. తెలంగాణ సంస్కతిని తెలిపే బతుకమ్మ పాటతో బందం ప్రేక్షక విద్యార్థులను ఆకట్టుకుంది.సోలో డాన్స్‌లో బి.మాధవి పువ్వులకు రంగులేద్దామా పాటకు చేసిన అభినయం ప్రథమ బహుమతిని దక్కించుకోగా, ముక్కాల ముక్కాంబుల ప్రేమికుడులోని పాటకు ఎస్‌డి నాయబ్ రసూల్ డాన్స్‌కు ద్వితీయ బహుమతి అందుకున్నారు. వై.లక్ష్మీ నరసింహ బందం రూపొందించిన నాన్న వెనకపడి పోతున్నాడని అంశం పై చేసిన స్కిట్ అందరిని కన్నీటి పర్వతం చేసింది. దీనికి ద్వితీయ బహుమతి దక్కింది. సోలార్-విండ్ పవర్ ఉత్పత్తి వినియోగంపై బి. నవ్య రూపొందించిన సైన్స్ మోడల్‌కు ప్రథమ బహుమతి, పంటల రక్షణ(క్రాఫ్ సేవర్) అలారం ఏర్పాటుచేసిన సి. హెచ్.సంయుక్తా చౌదరికి ప్రథమ, ద్వితీయ బహుమతులు దక్కాయి. దళారుల ప్రమేయం లేని మార్కెటింగ్ విధానాన్ని పోస్టర్ ద్వారా వివరించిన సంయుక్తను ప్రథమ బహుమతిగా ప్రశంసా పత్రాన్ని జ్ఞాపికతో డాక్టర్ మల్లికార్జునరావు సత్కరించారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

తొలి సంవత్సరం విద్యార్థులు రక్తదానానికి ప్రాధాన్యమిచ్చి సమాజంలో ప్రాణదాతలుగా కీర్తి ప్రతిష్టలు సాధించాలని సభాధ్యక్షులు కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఉద్బోధించారు. కందుకూరు లోని అన్ని వైద్యశాలల్లో రక్తదానం అవసరమై ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి డాక్టర్లు ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీకి వెళ్లమని సూచనలు ఇచ్చే విషయాన్ని రామయ్య గుర్తు చేశారు. పి.ఇ.సి ఫౌండేషన్ పునరుద్ధరించి ఆపన్నులకు ఏడాదికి 2-3 లక్షల సాయం అందించే లక్ష్యం నిర్దేశించుకోవాలన్నారు. తొలి ఏడాది యూని వర్సిటీ పరీక్షలు ముగిసే లోపు రెండు లక్ష్యాల సాధనకు పూనుకోవాలని ఆకాంక్షించారు. రెండు రోజుల పాటు జరిగిన సాంస్కతిక పోటీలలో సీనియర్ కళాకారుడు చలంచర్ల సుబ్బారావు న్యాయ నిర్ణేతగా వ్యవ హరించారు. ఫస్ట్‌యర్ హెచ్‌ఓడి జి .ప్రసాద్, డాక్టర్ శైలేష్, బాల బ్రహ్మాచారి,డాక్టర్ సురియా, ఆశాజ్యోతి, హిమబిందు,మీరావలి నిర్వహించారు.

మట్టి తరలింపును అడ్డుకున్న టిడిపి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :జాతీయ రహదారి నిర్మాణం కోసం మండలంలోని పోకూరు చెరువులో భారీగా ప్రొక్లయినర్లు ఏర్పాటు చేసి మట్టిని లారీల ద్వారా తరలించడంతో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పోకూరు చెరువును బుధవారం ఆయన రైతులు, టిడిపి శ్రేణులతో కలిసి పరిశీలించారు. మట్టి తరలింపును అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. వల్లభనేని కంపెనీకి చెందిన వారు చెరువులో భారీలోతుల్లో గుంతలు పెట్టి మట్టి తీస్తున్నారన్నారు. ఇరిగేషన్ అధికారులు 4వేల క్యూబిక్ మీటర్లకు అను మతులిచ్చినట్లు చెప్పినా, వాస్తవంలో 40వేల క్యూబిక్ మీటర్లు మట్టిని తీయడంతో పాటు భారీగా గుంతలు పెట్టారన్నారు. కలెక్టర్‌తో పాటు కందుకూరు సబ్‌కలెక్టర్‌కు తమ పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినా స్పందించలేదని చెప్పారు. జిపిఎస్ లొకేషన్‌తో ఫొటోలు, ఆధారాలతో సహా పంపినా కనీస చర్యలు లేవన్నారు. సుమారు వెయ్యి ఎకరాలకు పైగా ఆయకట్టు కలిగిన పోకూరు చెరువులో తూములకు చాలాదూరంలో ఒకచోట భారీగా మట్టిని తీయడంతో, నీళ్లన్నీ అక్కడే నిలిచే పరిస్థితి ఉందన్నారు. మైనింగ్, ఇసుక, మద్యం మాఫియా రాజ్యమేలుతుందన్నారు. స్థానిక ఎంఎల్ఎ అండదండలతోనే ఇదంతా జరుగుతుందని విమర్శించారు. తక్షణమే చెరువులో మట్టి తరలింపు నిలిపేయాలన్నారు. అక్కడి నుండే ఇరిగేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. మాజీ ఎఎంసి చైర్మన్ గట్టమనేని చెంచురామయ్య, మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరశింహం మాట్లాడారు. మట్టి తరలింపు విషయమై ఇటీవలే ప్రజాశక్తిలో కథనం ప్రచురితమైంది. వార్తకు ప్రతిపక్షం స్పందించింది. టిడిపి నాయకులు ఎం మాల్యాద్రి, గురిజాల బెంజిమెన్, గట్టమనేని రవీంద్ర, వడ్లమూడి లక్ష్మీనరశింహం, గట్టమనేని లక్ష్మీనరశింహం, దొండిమద్దెల నాగ భూషణం, నవులూరి సుబ్బానాయుడు, పర్రె రామారావు, కూనిపాలెం సర్పంచ్ నవులూరి రాజారమేష్, కంచర్ల ప్రకాశరావు, గుర్రం లక్ష్మీనరశింహం ఉన్నారు.

భారీలోతులో మట్టిని తీసినట్లు చూపుతున్న 'ఇంటూరి'

స్కూటీ బోల్తా

ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-జలదంకి

ప్రమాదవశాత్తు స్కూటీ వాహనం బోల్తాపడి ముగ్గురికి గాయాలైన సంఘటన బుధవారం మండలంలోని తిమ్మసముద్రం రోడ్డు అన్నవరం మలుపు వద్ద చోటుచేసుకుంది. వివరాల మేరకు.. ఈ ప్రమాదంలో మండలంలోని నెహ్రూ నగర్ కాలనీకి చెందిన ఒకే కుటుంబానికి చెందిన బాల శ్రీనయ్య ఆయన భార్య లక్ష్మమ్మ, కుమార్తె సౌమ్యకు తీవ్ర గాయాలయ్యాయి. కలిగిరి మండలంలోని ఏపినాపి మామిడి తోటల్లో కాపలాదారులుగా వీరు పని చేస్తున్నారు. బుధవారం కుటుంబం సభ్యులతో బంధువులతో గడిపేందుకు ప్రయాణమయ్యారు. తిమ్మసముద్రం రోడ్డు మార్గంలో స్కూటీపై స్వగ్రామానికి వస్తుండగా అన్నవరం మలుపు దాటిన తరువాత ఉన్న సప్తాపై ఈ ప్రమాదం సంభవించింది. స్కూటీ ముందు భాగం ఉన్న టైరు విరిగిపోవడంతో బండి అదుపుతప్పి వీరు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదాన్ని గమనించిన బాటసారులు 108కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది వీరికి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

ఫస్ట్‌ఎయిడ్ చేస్తున్న 108 సిబ్బంది

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను బుధవారం ఎంఇఒ షేక్ సావుద్దీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పని ప్రదేశాన్ని పరిశీలించి నాణ్యత తరచూ పర్యవేక్షణ చేస్తూ త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూడాలని హెడ్మాస్టర్‌కు సూచించారు. రూ.42లక్షలతో జరుగుతున్న ఈ పనులను పాఠశాల ప్రారంభం లోపు పూర్తి చేయాలన్నారు.

28న తిరునాళ్లు ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి

అంకాళమ్మ అమ్మవారి తిరునాళ్లు విద్యుత్ దీపాలంకరణాలతో గుడినరవ గ్రామంలో 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మొదటిరోజు 28వ తేదీ ఆదివారం అంకాళమ్మ తిరునాళ్లు ఉదయం 9గంటలకు గడపకుండ ఊరేగింపు, రాత్రి 10 గంటలకు అమ్మవారు గ్రామ ఉత్సవం, 29 సోమవారం ఉదయం 10 గంటలకు పోతురాజు పాప ఊరేగింపు రాత్రి 8 గంటలకు మాధవ్ ఈవెంట్స్ వారితో మ్యూజికల్ నైట్ నిర్వహించబడునని స్పెషల్ గెస్ట్ డి-13 విన్నర్ కావ్య పాల్గొంటుందన్నారు. 30 మంగళవారం ఉదయం 9గంటలకు ఎడ్లబండి లాగుడు పందెం మధ్యాహ్నం అన్నదానం జరుగుతుందన్నారు. అనంతరం గుడినరవ గ్రామ కమిటి సభ్యులు సాయంత్రం బండ్ల పొంగళ్లు, కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని మండలంలోని ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దీవెనలు పొందాలన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో 5వ వార్డుకు చెందిన ఇమ్మడిశెట్టి చినమస్తానయ్య పక్షవాతంతో బాధపడుతూ ఇటీవల తీవ్ర గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో ఈ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా తక్షణ సహాయంగా రూ.10వేలు మంజూరైంది. అవార్డు కౌన్సిలర్ షేక్.మహబూబ్ బాషా సచివాలయం సిబ్బందితో కలిసి బాధ్యత కుటుంబానికి నగదు సహాయాన్ని బుధవారం అందజేశారు. త్వరలో వైఎస్ఆర్ బీమాకు సంబంధించిన సహాయం ఆ కుటుంబానికి అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ ఉద్యోగి ప్రశాంతి, వైసిపి నాయకులు పూసల వెంకట రమణయ్య, ఎం.పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒ కార్యాలయ ఎఒ బదిలీ

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయంలో ఎఓగా పనిచేస్తున్న డివి మధుసూదన్ శర్మ నెల్లూరు ఆర్‌డిఒ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎఎస్‌పేట తహశీల్దార్‌గా పనిచేస్తున్న ఎం.సుభద్రమ్మను అడహక్ ఎఒగా బదిలీ చేస్తూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు బుధవారం నుంచి ఆత్మకూరు పట్టణంలోని మూడు కేంద్రాలలో ప్రారంభమయ్యాయి. ఉదయం తొలి సంవత్సరం ఇంటర్మీడియట్ మధ్యాహ్నం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈ పరీక్ష నిర్వహించినట్లు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వాసు బాబు తెలిపారు. ప్రభుత్వ కళాశాల కేంద్రంలో 87 మంది గానూ ఏడుగురు గైర్హాజరయ్యారని, పరీక్షకు 27 మందికి గానూ ముగ్గురు గైర్హాజరయ్యారు. షిరిడి సాయిరాం కళాశాలలో ఉదయం జరిగిన పరీక్షకు 86 మందికి గానూ 8 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షకు 16 మందికి గానూ ఇద్దరు గైర్హాజరైనట్లు ప్రిన్సిపల్ తెలియజేశారు.

గ్రావెల్ అక్రమ తరలింపు

ప్రజాశక్తి-అల్లూరు

అల్లూరు చెరువులో కొంతమంది అధికార పార్టీ నాయకులు పట్టపగలే మట్టిని దోచుకుంటున్నారు. జగనన్న కాలనీల పేరట దందా సాగిస్తూ ప్రయివేటు పరంగా మట్టిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. అధికార పార్టీ నేతల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని గ్రామస్తులు వెల్లడిస్తున్నారు. మట్టిని తరలించేందుకు అధికారుల వద్ద నుండి ఎలాంటి అనుమతులు లేకపోయినా చర్యలు తీసుకోకపోవడంలో అధికార యంత్రాంగం వెనకడుగులు వేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మట్టి మాఫియా ఆగడాలు రోజురోజుకు పెచ్చు మీరి అడ్డు అదుపు లేకుండా పోతున్నాయని తెలియజేశారు. రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్ శాఖ అధికారులు పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తూ ఉండడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చర్యలు చేపట్టకపోవడంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా చెరువు సంపదకు రక్షణ లేకపోగా రాత్రి, పగలు అనే తేడా లేకుండా జెసిబితో ట్రాక్టర్లలో మట్టిని దర్జాగా తరలించుకు వెళుతున్నారు. అందినకాడికి మట్టిని తోడి వేయడంతో పెద్ద అగాదాలుగా గుంతలు దర్శనమిస్తున్నాయి. అధికారులకు తప్పుడు సంకేతాలిస్తూ కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి మట్టిని తోలుకోమన్నట్లు ఆ పార్టీ నేతలే బహిరంగంగా తెలుపుతున్నారు. తమ ట్రాక్టర్లను ఏ అధికారి ఆపుతారో చూస్తామంటూ సవాల్ విసిరుతున్నారు. సంబంధిత శాఖ అధికారులకు సమాచారం తెలిసినా, అలాగే ఎవరైనా తెలిపినా పెడచెవిన పెడుతున్నారని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ట్రాక్టర్లకు సరైన పత్రాలు, డ్రైవర్లకు లైసెన్సులు లేక పోగా విపరీతమైన స్పీడుతో మట్టిని తరలించుకు వెళుతున్నారు. ఇకనైనా పోలీసు శాఖ అధికారులు కలుగజేసుకొని లైసెన్స్ లేని డ్రైవర్లను అదుపు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నీటి సరఫరా చేయాలని సిపిఎం వినతి

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం బుడంగుంట ఇందిరమ్మ గ్రీన్‌సిటీ హౌసింగ్ కాలనీకి వెంటనే మున్సిపల్ కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేయాలని బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయంలో డిఎఒ పసుపులేటి సుబ్రహ్మణ్యంకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ బుడంగుంట ఇందిరమ్మ గ్రీన్ సిటీకాలనీకి కొన్ని సంవత్సరాల నుండి మున్సిపల్ నీటిసరఫరా జరగడం లేదన్నారు. దీనివల్ల అక్కడ నివసించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమ్మర్ స్టోరేజీ నీళ్లు కాలనీ పక్కన పోతున్నా కాలనీకి నీటి సరఫరా జరగకపోవడం ఇక్కడి వస్తున్నప్పటికీ గతంలో ఈ కాలనీకి కూడా ఈ నీళ్ళే సరఫరా జరుగుతుండేవన్నారు. మధ్యలో నీటి సరఫరా ఆగిపోయిందన్నారు. నీళ్ళఉన్నప్పటికీ ట్యాంకర్ల ద్వారా లక్షల రూపాయలు ఖర్చు చూపిస్తూ, నీటిని సరఫరా చేయడం ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కొన్ని సంవత్సరాలుగా ఈ కాలనీకి నీటి సరఫరా జరగనందున ఇక్కడి ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా అధికారులకు ప్రజా ప్రతినిధులకు తెలుపుతున్నప్పటికీ పట్టించు కోకపోవడం విచారకరమన్నారు. ప్రజలకు తాగునీరు అందించలేని దయలేని స్థితిలో ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నీళ్లను మున్సిపల్ కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, సిపిఎం నాయకులు వి.బాబురావు, పి.సుబ్రహ్మణ్యం, తలపల రత్నం తదితరులున్నారు.

డిఎఒకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

భూసార పరీక్షలు తప్పనిసరి

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు పొలానికి రక్త భూసార పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి అని జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం విషయ నిపుణులు పంటల ఉత్పత్తి విభాగం డాక్టర్ కె.కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రైతులందరూ అధిక దిగుబడులు ఆశించి విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు వాడడం వలన మన భూమిలో పోషకాల సమతుల్యత దెబ్బతిని లోపించింది అన్నారు. ఈ విధంగా భూసార పరీక్షలు చేయడం వలన మన భూమిలో మన పంట పొలాల్లో లోపించిన పోషకాలను తెలుసుకొని సరైన మోతాదుల్లో ఎక్కువ తక్కువ కాకుండా వేసుకోవచ్చన్నారు. మన రైతులు భూసార పరీక్షలు చేయించు కోకుండా వాడిన రసాయన ఎరువులనే తరచుగా వాడి వాటి మోతాదును పెంచి మిగతా పోషక విలువలను తగ్గిస్తున్నారని తెలిపారు. ఇలా చేయడం వల్ల పంట దిగుబడి తగ్గి ఖర్చులు పెరుగుతున్నాయన్నారు. ఈ సమస్యలన్నింటికీ భూసార పరీక్ష అనేది చక్కటి పరిష్కారమన్నారు. మన జిల్లాలో మండలాల వారీగా భూసార పరీక్ష కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రం, జిల్లా కార్యాలయంలో భూసార పరీక్షలు జరుగుతాయని వాటి ఆధారంగా రైతు ఎరువుల వాడకంలో ప్రధానంగా మట్టి నమూనాను సేకరించడం అనేది కీలకమైనదన్నారు. అందువల్ల మట్టి నమూనా సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తప్పక పాటించవలెనన్నారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న డి ఎల్ డి ఒ కనకదుర్గ భవాని

ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

ప్రజాశక్తి-అల్లూరు

ఆధార్ అప్డేట్‌ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చేసుకోవాలని డిఎల్‌డిఒ కనకదుర్గ భవాని వెల్లడించారు. బుధవారం మండల కేంద్రం స్థానిక సచివాలయం -2లో ఏర్పాటుచేసిన ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఆశా వర్కర్లు నిర్వహించాల్సిన విధులపై చర్చించి పలు సలహాలు సూచనలు అందజేశారు. అలాగే ఆయుష్మాన్ భారత్ తదితర వాటి ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ ఫణి కుమార్, పంచాయతీ కార్యదర్శులు వరప్రసాద్, పెనుగొండయ్య, ఏపిఎం ప్రసాద్ వీఆర్‌ఓ కరిముల్లా తదితరులున్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ విశ్వనాథరెడ్డి

మాతృభాషను అలవరచుకోవాలి

ప్రజాశక్తి-మర్రిపాడు

విద్యార్థులు మాతృభాషపై మమకారం పెంచుకొని భాషా పరిజ్ఞానం పొందాలని ఎస్ఐ విశ్వనాథరెడ్డి సూచించారు. స్థానిక గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలను ఆయన బుధవారం సందర్శించి విద్యార్థులతో పలు విషయాలను ముచ్చటించారు. అమ్మభాష తేనె కన్నా మధురమైనదని శ్రీ కృష్ణదేవరాయలతో దేశభాషలందు తెలుగు లెస్స అని చెప్పబడి తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. నేడు విద్యార్థులు పరాయి భాషా వ్యామోహంలో పడి మాతృభాషను మత్సభాషగా మారుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం గ్రంథాలయంలో ఉన్న రామాయణం, భారతం, భాగవతం గ్రంథాలను పరిశీలించారు. విద్యార్థుల పఠనా శక్తిని పరీక్షించు నిమిత్తం విద్యార్థులతో ఆంగ్ల తెలుగు కథనాలను చదివించారు. తెలుగులో పద్యం చెప్పిన మరో విద్యార్థినికి భావాన్ని చెప్పారు. గతవారం నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఇన్‌ఛార్జి గ్రంథాలయాధికారి నారాయణరావు ఎస్ఐను ఘనంగా సన్మానించారు.

శిక్షణ సంస్థల రద్దు అన్యాయం

ప్రజాశక్తి-కావలి

ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ ఉద్యోగాలలో దళిత గిరిజనులకు శిక్షణ ఇచ్చే సంస్థలను రద్దు చేయడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. బుధవారం రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో దళిత గిరిజన సంక్షేమ పథకాలు ఇవ్వకపోవడం వల్ల జగనన్న పాలనలో గత మూడు సంవత్సరాల నుండి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలు అందడం లేదని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ భవనాల ద్వారా సివిల్ సర్వీస్, శిక్షణ ఇచ్చి నెలకు పారితోషకం ఇచ్చి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2000 మందికి శిక్షణ ఇచ్చేవారన్నారు. తద్వారా అనేకమంది దళిత గిరిజనులకు ఆల్ ఇండియా స్థాయిలో ఉద్యోగాలు అందుకనే వారిని ఫలితాలలో మంచి విజయాలు సాధించేవారని తెలియజేశారు. శిక్షణ ఇచ్చే సంస్థను తీసివేయడం వల్ల శిక్షణకు ఇచ్చే పథకాలు వేరే పథకాలకు ఇవ్వడం వల్ల దళితులకు రావాల్సిన సంక్షేమాలు నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. ఇటీవల జిల్లాలో గిరిజన సంక్షేమ హాస్టల్లో కనీసం 40 శాతం కూడా ఉత్తీర్ణత సాధించలేదని తెలిపారు. పర్యవేక్షించే అధికారులు లేకపోవడం వలన గిరిజన సంక్షేమ శాఖలో అవినీతి మూలంగా ఫలితాలు రాలేదని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు పథకానికి రూ.1000 కోట్లు అని చెప్పి ఒక్కసారి కూడా రిపేరు చేయలేదని తెలియజేశారు. ఉద్యోగ శిక్షణ పరంగా లేకపోవడం అన్యాయమని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారు నిరుపేదలైన దళితులకు శిక్షణ ఇప్పించి ఆదుకోగలరని మనవి చేశారు. కార్యక్రమంలో సీనయ్య, జెడ్డా వాసు, జరుగుమల్లి విజయరత్నం, లక్ష్మీనరసు, మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న నాయకులు

మంద కృష్ణమాదిగపై విమర్శలు తగవు

ప్రజాశక్తి-కావలి

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను విమర్శించే హక్కు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి లేదని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఏసురత్నం, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు చేవూరు వరప్రసాద్ తీవ్ర విమర్శలు చేశారు. బుధవారం పట్టణంలోని "జర్నలిస్ట్ క్లబ్"లో వారు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో దళిత, గిరిజనులపై దాడులను నిరసిస్తూ గతరెండు రోజుల క్రితం విజయవాడలో అఖిలపక్షం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కూడా పాల్గొన్నారని తెలిపారు. అయితే ఆ సమావేశంలో పాల్గొని మంద కృష్ణ మాదిగ కొన్ని డిమాండ్లు కూడా చేసారన్నారు. అయితే దానిని దృష్టిలో పెట్టుకొని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంద కృష్ణ మాదిగను పెయిడ్ ఆర్టిస్ట్ అనటం సిగ్గు చేటన్నారు. గతంలో ఎస్‌సి వర్గీకరణకు మద్దతు ఇచ్చి మంద కృష్ణ మాదిగను అనేక సమావేశాలకు ఆహ్వానించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇప్పుడు మంద కృష్ణమాదిగ ఎలా పెయిడ్ ఆర్టిస్ట్ అయ్యారో తెలపాలన్నారు. తెలంగాణలో జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్రను టిఆర్ఎస్ నేతలు అడ్డుకుంటే మంద కృష్ణమాదిగ సపోర్ట్ చేసిన విషయం మరిచి పోయారా.. అని ప్రశ్నించారు. దళితులపై దాడులు జరిగితే దళిత సంఘాలు, దళితనేతలు ప్రశ్నించకపోతే ఎవరు ప్రశ్నిస్తారని తెలిపారు. రాష్ట్రంలో దళిత, గిరిజనులపై దాడులు పెరిగిపోయాయన్నారు. పెద్దిరెడ్డి రాష్టానికి మంత్రిఏమో కానీ, మంద కృష్ణమాదిగకు దేశంలో అన్ని రాష్ట్రాలలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ఉన్నారన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంద కృష్ణమాదిగకు వెంటనే క్షమాపణలు చెప్పకపోతే పరిస్థితులు తీవ్రరూపం దాల్చుతాయన్నారు. కార్యాక్రమంలో ఎంఎస్‌పి జిల్లా మహిళా అధ్యక్షురాలు గౌరా జానకి, ఎంఆర్‌పిఎఎస్ పట్టణ అధ్యక్షుడు చేవూరు కిరణ్‌కుమార్, జిల్లా కో కన్వీనర్ కొణిజేటి రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

పాఠశాల ఆవరణంలో కంచె వేసిన ఉన్న దృశ్యం

పాఠశాల భూమి ఆక్రమణ

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని కృష్ణంరాజుపల్లె (దక్షిణవూరు) లో ప్రభుత్వ పాఠశాల, ఇరిగేషన్ భూమికి సంబంధించిన సర్వేనెంబర్ 245/8లో 2ఎకరాలను అదే గ్రామానికీ చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని చుట్టూ కంచెవేశారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ శాఖ అధికారులు స్పందించక పోవడం ఆశ్చర్యంగా ఉందని గ్రామస్తులు అంటున్నారు. సంబంధిత అధికారులు అక్రమణ దారులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

మాట్లాడుతున్న ఫిషరీస్ ఏడీ విజయ్

మత్స్యకార మహిళలకు శిక్షణ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని మైపాడు పట్టపుపాలెం మత్స్యకార మహిళలకు సేవ్ దీ చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకార మహిళలకు ఎండు చేపలు ఎండబెట్టుకొనుట, చేపలు, రొయ్యల ఊరగాయలు తయారీ విధానంతో లాభాలు చేకూర్చుకునే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫిషరీస్ ఏడీ విజయ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకార మహిళలు ఈ శిక్షణ కార్యక్రమం వల్ల ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్ శ్రీహరి, ఎఫ్‌డిఒ సురేష్, విఎఫ్ఎ ఫర్వేజ్, వేలుగు సిసి ఇందిరమ్మ, జెడ్‌పి వైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి, సొసైటీ ప్రెసిడెంట్ సీనయ్య, ఎంపిటిసి రమణయ్య, మాజీ ఎంపిటిసి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో విజ్ఞానం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

గ్రంథాయాలను సద్వినియోగం చేసుకోవడం వల్ల విద్యార్థులు విజ్ఞానవంతులుగా తయారవుతారని ప్రధానోపాధ్యాయులు కె సి రాగయ్య పేర్కొన్నారు. ఎఎస్‌పేట శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌లో భాగంగా బుధవారం ఎం.పి.పి. ప్రైమరీ స్కూల్లో హాజరైన పిల్లలతో కథల పుస్తకాలు, మహనీయుల జీవితచరిత్రలను చదివించారు. కార్యక్రమంలో విద్యార్థులు పలువురు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

సచివాలయం ప్రజలకు సారథులుగా ఉన్న వలంటీర్లకు సన్మానం చేయడం అభినందనీయమని ప్రత్యేక అధికారులు ఎంపిడిఒ పి.ఐజాక్‌ప్రవీణ్, పంచాయతీ రాజ్ ఏఈ వందన కిషోర్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని వెంగళరావు నగర్ బండగానిపల్లి గ్రామ సచివాలయ పరిధిలో సర్పంచులు లక్కు రమణమ్మ, మొంద్రు.తిరుపతి అధ్యక్షతన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించి ఎలాంటి లంచాలను ఆశించకుండా సేవా దృక్పథంతో ప్రజలకు సేవ చేస్తున్న వాలంటీర్లను అభినందించారు. కార్యక్రమంలో కార్యదర్శి అమర్‌నాథ్ రెడ్డి, అంచ హీన, తిరుపతయ్య, సచివాలయ సిబ్బంది వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తొడుగుపల్లి గ్రామంలో నాలుగు రోజుల నుండి జరుగుతున్న నాగరపమ్మ తల్లి కొలుపులు సాంప్రదాయ పద్ధతులతో శాస్త్రీయంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దర్శి, దనేంకుల, వంశస్థులు నిర్వహించిన కొలుపుల్లో వలస వాసుల సైతం గ్రామానికి చేరుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది. ఆదివారం పుట్ట వద్ద నుంచి పుట్ట బంగారం తీసుకొచ్చి ప్రారంభమైన కొలుపులు బుధవారం ముగిశాయి. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కొడవలూరు

మండలంలోని గండవరంకు చెందిన సీనియర్ నేత అడపాల మోహన్ కష్ణ టిడిపికి రాజీనామా చేసి ఆయన అనుచరుల వర్గంతో వైసిపిలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి నార్త్ రాజుపాలెం లోని వైసిపి కార్యాలయంలో బుధవారం వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం ప్రజలలో ఉండే నేత మోహన్ కష్ణ అన్నారు. నియోజకవర్గంలోని గుర్తింపు కలిగిన నేతగా పేరు ఉందని చెప్పారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగారని ఓదార్పు యాత్రలో జగన్మోహన్ రెడ్డితో కలిసి నడిచిన నేత మోహన్ కష్ణ అన్నారు. అతి పెద్ద గ్రామమైన గండవరంకు రెండు పర్యాయాలు సర్పంచ్ గా పనిచేయడంతో పాటు ఎంపీటీసీగాను కొనసాగారంటే గ్రామాల్లో ఆయనకున్న పట్టు ఏమిటో అవగతం చేసుకోవచ్చన్నారు. రాజకీయాలలో విభేదాలు సర్వసాధారణమని అందులో భాగంగానే స్వల్ప మనస్పర్థలతో ఆయన పార్టీని వీడారన్నారు. నల్లపరెడ్డి కుటుంబానికి ఎంతో సన్నిహితుడైన ఆయన నాలుగేళ్లలోగా ఏ పార్టీ కార్యక్రమాలలో పాల్గొనకుండా ఉండిపోయారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్న ఆయన మనసు మాత్రం వైఎస్సార్సీపీలోనే ఉండేదని చెప్పారు. ఎట్టకేలకు తన సొంత ఇంటికి చేరడం తనకే కాకుండా పార్టీ నాయకులందరికీ ఆనందదాయకమన్నారుకార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య ఎంపీపీ జి జ్యోతి మాజీ ఏఎంసీ చైర్మన్ పుండ్ల అచ్యుత్ రెడ్డి సొసైటీ అధ్యక్షుడు పెనాక నాగ శ్రీనివాసులు రెడ్డి సర్పంచ్లు ఎం.రంగారెడ్డి బి.సుప్రియ ఎన్. శ్రీనివాసులు వి. నవీన్ పాల్గొన్నారు.

మహాజశ్రీ నెల్లూరు 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

O.S.No. 5/2020

రాచపూటి సత్యనారాయణ - వాది

Vs

పోతురాజు గంగయ్య - ప్రతివాది

నోటీసు

To,
పోతురాజు గంగయ్య, S/o లేట్ **సుబన్న,** R/o పాత D.No.24/2/1515, కొత్త D.No.24/6/609, మిద్దెపైన, పాత మిలిటరీ కాలనీ, నెల్లూరు సిటీ.

పై నెంబరు కేసును వాది మీపై స్పెసిఫిక్ పర్ఫార్‌మెన్స్ కోరుతూ దాఖలు చేసియున్నారు. సదరు కేసు మీ నోటీసు నిమిత్తం **తే19-06-2023** దికి వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు **ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

యస్.శ్రీనివాసమూర్తి, బి.ఎ., బి.ఎల్.,
వాదితరపు అడ్వకేట్, నెల్లూరు.

మహారాజశ్రీ నెల్లూరు 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A.No. 77/2020

O.S.No. 5/2020

రాచపూటి సత్యనారాయణ - పిటిషనర్ / వాది

Vs

పోతురాజు గంగయ్య - రెస్పాండెంట్ / ప్రతివాది

నోటీసు

To,
పోతురాజు గంగయ్య, S/o లేట్ **సుబన్న,** R/o పాత D.No.24/2/1515, కొత్త D.No.24/6/609, మిద్దెపైన, పాత మిలిటరీ కాలనీ, నెల్లూరు సిటీ.

పై నెంబరు పిటీషన్‌ను పై నెంబరు కేసులో పై తెలిపిన పిటిషనర్ / వాది మీమీద ఇన్‌జంక్షన్ ఉత్తర్వులు కోరుతూ దాఖలు చేసియున్నారు. సదరు కేసు మీ నోటీసు నిమిత్తం **తే19-06-2023 దికి** వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు **ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

యస్.శ్రీనివాసమూర్తి, బి.ఎ., బి.ఎల్.,
వాదితరపు అడ్వకేట్, నెల్లూరు.

డాక్యుమెంటు పోయినది

కావలి పట్టణం, ముసునూరు లోనాకు చెందిన 30 అంకణములు/240 చదరపు గజాల నివేశనస్థలం కొనుగోలు రిజిస్టర్డ్, **డాక్యుమెంట్ (నెం.2317/2000)** పోయినది. **తే22-05-20-23 ది న,** ముసునూరు నుండి కావలి పట్టణం నకు ఆటోలో వస్తుండగా ఈ డాక్యుమెంట్ పోయినది. దొరికినవారు నాకు చేర్చగలరు.

ఇట్లు
కున్నం శేషారెడ్డి,
మొబైల్: **99440529600.**

డాక్యుమెంట్లు పోయినవి

నా క్లయింట్ అయిన **నెమలిదిన్నె లలిత,** తండ్రి లేట్ **నెమలిదిన్నె కోటయ్య,** డోర్ నెం.10-38-15B, నార్త్, 1వ వీధి, రైల్వే స్టేషన్ జనతాపేట, కావలి, నెల్లూరు జిల్లా ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయడమేమనగా నా క్లయింటు **తేది: 18-5-2023** న నెల్లూరు ఆత్మకూరు బస్టాండు నుండి ఆటోలో నెల్లూరు మున్సిపల్ ఆఫీసుకు ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంట్లు నెంబర్లు: **9368/2002, 9465/2009, 503/2019, 504/2019, 8067/ 2010, 2340/2010, 505/2019, 8596/2010, 506/2019, 1594/2019** తీసుకొని మున్సిపల్ ఆఫీసు వద్ద ఆటోలో నుండి దిగి పై తెలిపిన ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంట్లు సదరు ఆటోలో మరచి నా క్లయింటు బంధువుల ఇంటికి వెళ్లిపోయినది. మళ్లీ విచారించగా దొరకలేదు. పై తెలిపిన ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంట్లు ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషికం పొందగలరు.

ఎస్.మురలీకృష్ణ, బి.టెక్., ఎల్.ఎల్.బి.,
న్యాయవాది,డోర్ నెం.25/3/232, 4వ వీధి,
నేతాజీనగర్, నెల్లూరు. సెల్: **62812 83584**